ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక
RNI No.APTEL/2011/38267

## వెంకట్ సాయినగర్ కాలనీలో ఘనంగా శ్రీ మైసమ్మ అమ్మవారి 4వ, వార్షికోత్సవ వేడుకలు

ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్

రామంతపూర్ బగాయత్ వెంకట్ సాయినగర్ కాలనీ లో శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ దేవాల యంలో అమ్మవారి 4వ, వార్షికోత్సవ వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణ పతి హోమం, అమ్మవారి అభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలను వేద పండి తుల ఆధ్వర్యంలో నిర్వహిం చారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారో గ్యాలతో ఉండాలని నిర్వా హకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్యాల బాలయ్య, రాచమల్ల రమేష్, సికినమెట్ల ప్రభులింగం, సర్వసత్తయ్య యాదవ్ గోపాల్ అన్న, నరసింహులు, ఐలేష్ యాదవ్, రమేష్ యాదవ్ మురళి, శివ యాదవ్ శ్రీనివాస్ చందన్ సింగ్ యాదమ్మ రాజు చంద్రయ్య, రాజు యాదవ్, సత్యనారాయణ, సారయ్య శంకర్ గా,అనిల్ గణేష్, =. శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

సంపుటి : 16 సంచిక : 029 బుధవారం 05-08-2026
ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

# రేవంతన్న పాలనలో ఉద్యమకారులకు సముచిత స్థానం..

## మళ్లీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పాలనే..

### కెసిఆర్.. కేటీఆర్.. హరీష్ రావుల మాటలను ప్రజలు విశ్వసించరు..

### తెలంగాణ ఉద్యమకారిని రహీమున్నీసా బేగం..












**సాయి ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

10 ఏళ్ల కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు... జర్నలిస్టులకు.. కేసీఆర్ ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదు. మేం అధికారంలోకి వచ్చాక ఉద్యమకారులను ఆదుకుంటామని ఇచ్చిన మాట నీటిమీది రాతగా మిగిలింది.. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టుల మంటూ ఉద్యమాన్ని ఉవ్వెత్తున చూపుతూ నిత్యం వార్తలు రాస్తూ కెసిఆర్ ను ముఖ్య మంత్రి చేసిన జర్నలిస్టు ల సంక్షేమాన్ని అభివృద్ధి ని రవ్వంత కూడా కెసిఆర్ ప్రభుత్వం చేపట్టలేదు. స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్య త నిచ్చింది..రాష్ట్ర సాధన కేవలం వారి లబ్ధి కోసమే అన్న విధంగా కల్వకుంట్ల కుటుంబమే బాగు పడ్డది. పదవులు వాళ్లే అనుభవించారు. ప్రజాధనాన్ని అందినంత లూటీ చేశారు. కోట్లకు పడగలెత్తారు, ఎకరాల భూముల్లో ఫామ్ హౌస్ లు నిర్మించుకొని జల్సా జీవితాలు గడుపుతు న్నారు. ఉద్యమకారు లకు నిలువ నీడ లేదు ఒక డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు లేదు. రేవంత్ రెడ్డి పాలనలో ఉద్యమకారులకు సరియైన గుర్తింపు లభిస్తుంది.

నాలాంటి నిరుపేదలందరికో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా మంజూర కావడం ఆనందాన్నిస్తుంది. రేవంతన్న పాలన జనం మెచ్చుతున్న పాలన అని చెప్పక తప్పదు.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు బేష్ గా ఉంది అంటూ, మళ్లీ వచ్చేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అంటున్న తెలంగాణ ఉద్యమకారిని.. రహీమున్నీసా బేగంతో మా ప్రతినిధి సాయి ప్రదీప్ అందిస్తున్న ప్రత్యేక కథనం..

**ఆమె పేరు...రహీమున్నీసా** ఓరుగల్లు గడ్డన పుట్టిన ఉద్యమకారిణి.. ముస్లిం మహిళ అయినా ఆమెలో రాణి రుద్రమ పౌరుషం ఉంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో 153 కేసులతో పాటుగా.. ఎన్నిసార్లు జైలుకు వెళ్లారు. అనేకసార్లు పోలీసు లాటి దెబ్బలు తిన్నారు అయినా తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమకారిని. గత పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ఆ ఉద్యమ కారుని గుర్తించలేదు. ఉద్యమంలో లేని వారికి కెసిఆర్ ప్రభుత్వంలో ప్రాధాన్యత లభించింది మంత్రి పదవులు అనుభవించారు రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ చైర్మన్ అయ్యారు కానీ ఉద్యమం కోసం పనిచేసిన వారికి గుర్తింపు లభించలేదు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ఉద్యమకారులకు న్యాయం జరుగుతున్నది. రేవంతన్న పాలనలో మాకు తప్పక న్యాయం జరుగుతుంది

**సాయి.. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఎలా సాగుతుంది.. ఉద్యమకారులకు ఇచ్చిన హామీ గుర్తింపు లభిస్తుంది అంటారా?**

రహీమున్నీసా.. కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో ప్రజాభిషానికి అనుగుణంగా అన్ని వర్గాలకు న్యాయం చేస్తుంది. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను పేదలకు పంపిణీ చేస్తూ అన్ని వర్గాలకు న్యాయం చేస్తుంది. ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం లోని న్యాయం జరుగుతుందని సంపూర్ణంగా విశ్వసిస్తున్న అన్నారు.

సాయి.. తెలంగాణ ఉద్యమకారిణిగా మీపై 153 కేసులు ఉన్నాయి. 8 సార్లు మీరు జైలుకు వెళ్లారు. అప్పటి ప్రభుత్వం మిమ్మల్ని గుర్తించలేదు..ఇప్పుడున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మిమ్మల్ని గుర్తించి న్యాయం చేస్తుంది అని నమ్మకం మీకు ఉందా అంటే..?

రహీమున్నీసా.. తప్పకుండా.. రేవంత్ రెడ్డి పాలనలో మా ఉద్యమకారులకు న్యాయం జరుగుతుంది. గుర్తింపు కూడా లభిస్తుంది. రాష్ట్రస్థాయిలో పదవులు కూడా వస్తాయి అని విశ్వసిస్తున్న.. కెసిఆర్ పాలనలో ఉద్యమకారులకు గుర్తింపు లేదు..వారి త్యాగాల కు తగిన న్యాయం జరగలేదు. ఈ ప్రభుత్వంలో తప్పక మాకు న్యాయం జరుగుతుంది.

**సాయి...మూడేళ్లలోనే కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది అంటూ.. కేసిఆర్, హరీష్ రావులు చేస్తున్న మాటల్లో వాస్తవం ఏమైనా ఉందా అంటే ఏం చెప్తారు..?**

రహీమున్నీసా.. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నేతలకు డిపాజిట్లు కూడా రావు. వారి మోసాన్ని ప్రజలందరూ గమనించారు అందుకే వారిని పక్కకు పెట్టారు. ప్రతి పనిలో అంతు లేని అవినీతికి పాల్పడి ప్రజాధనాన్ని లూటీ చేసిన కేటీఆర్, హరీష్ రావుల మాటలను ప్రజలు విశ్వసిం చరు.. నమ్మరు అంటే నమ్మరు.. అందుకే పార్లమెంట్లో ఒక్క స్థానాన్ని కూడా బిఆర్ఎస్ పార్టీ నేతలకు దక్కలేదంటే ప్రజల తీర్పు అర్థం చేసుకోవాలి..

**సాయి... కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేరు మోసం చేస్తూ పాలన సాగిస్తున్నది అందుకే ప్రజలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్కు గుణపాఠం చెప్తారు మేం మళ్ళీ తిరిగి అధికారులకు వస్త్రము కేసిఆర్ ముఖ్యమంత్రి అయితడు అంటున్న వారి మాటల్లో నిజం ఉందంటారా..?**

రహీమున్నీసా.. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో గెలవదు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టి రాష్ట్రాన్ని దివాలా తీసి ప్రజాధనాన్ని లూటీ చేసిన కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు నమ్మరు ఆ పార్టీకి తెలంగాణలో స్థానం లేదు.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏ ఒక్క స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ గెలవదు.. అన్ని స్థానాలు కాంగ్రెస్ నే గెలుచుకుంటుంది.. రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.

**సాయి.. కేంద్రంలోని బిజెపి పాలనపై మీ అభిప్రాయం.. రాష్ట్రంలో బిజెపి అధికారం లోకి వస్తుంది అని చెబుతున్న వాళ్ళ మాటల్లో ఏమైనా వాస్తవం ఉందా నిజంగా బిజెపి తెలంగాణలో బలపడిందా అంటే ఏం చెప్తారు.?**

రహీమున్నీసా.. తెలంగాణలో బిజెపికి స్థానం లేదు.. కేంద్రంలో మోడీ పతనం ప్రారంభమైంది. మూడుసార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ఇక మళ్ళీ రాడు.. కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే.. కాబోయే..రాబోయే ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ...ఇది అక్షర సత్యం..త్యాగాల కుటుంబానికి ప్రజలు పట్టం కడతారు..

**మూడు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచిన దాస్యం వినయ్ భాస్కర్.. చేసిన అభివృద్ధిని చూశారు.. ఇప్పుడు 3 ఏళ్లలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని చేస్తున్న అభివృద్ధి నీ చూశారు..**

**వీరిద్దరిలో ఎవరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డారు.. వీరిద్దరిలో ఎవరికి పక్షాన ఉద్యమకారులుగా మీరు నిలుస్తారు..**

రహీమున్నీసా.. వందకు వందశాతం.. నాయిని రాజేందర్ రెడ్డి పశ్చిమలో మళ్లీ భారీ మెజార్టీతో గెలుస్తారు.. నిత్యం నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ సుమారు 800 కోట్ల రూపాయలను మూడు సంవత్సరాల్లో తెచ్చి చేస్తున్న అభివృద్ధి ఫలాలు, సంక్షేమ పథకాలను ప్రజలందరూ చూస్తున్నారు.. ఆయన తిరిగి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం.. మంత్రి పదవి కూడా ఆయనకే వరిస్తుందని నా ప్రగాఢ విశ్వాసం..

## జిల్లా అభివృద్ధి,కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన.. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

వరంగల్ జిల్లా అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారిశ్రామిక ప్రగతికి సంబంధిం చి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. పీఎం గతిశక్తి, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్, ఇతర కేంద్ర పథకాల కింద వరంగల్‌కు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక ఉందా? ఉంటే ఏయే ప్రాజెక్టులు మంజూరయ్యాయి? వాటి ద్వారా జిల్లాకు ఎలాంటి ప్రయోజనాలు కలగనున్నాయో వెల్లడించాలని కేంద్ర ప్రభుత్వా న్ని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు.వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వరంగ ల్ జిల్లాలో కనెక్టివిటీ మెరుగు పర్చేందుకు సుమారు 7,843 కోట్ల వ్యయంతో 447 కిలోమీటర్ల మేర మూడు రైల్వే ప్రాజెక్టులు, 6,133 కోట్ల వ్యయంతో 185 కిలోమీటర్ల మేర నాలుగు జాతీయ రహదారి ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. అలాగే పీఎం మిత్ర పథకం కింద 1,327 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న బ్రౌన్‌ఫీల్డ్ టెక్స్‌టైల్ పార్క్‌కు సుమార 1,696 కోట్ల వ్యయం కేటాయిం చినట్లు పేర్కొంది.ఈ సందర్భం గా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, “వరంగల్ అభివృద్ధికి



సంబంధించి కేంద్రం వద్ద ఉన్న ప్రణాళికలు, నిధుల కేటాయింపులు, అమలులో ఉన్న ప్రాజెక్టులపై స్పష్టత కోరినట్లు వెల్లడించారు. రైల్వే, జాతీయ రహదారులు, టెక్స్‌టైల్ పార్క్ వంటి ప్రాజెక్టులు పూర్తయితే జిల్లాలో పారిశ్రామిక వృద్ధి, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి” అని ఎంపీ తెలిపారు.అలాగే, “వరంగల్‌కు మంజూరైన ప్రాజెక్టులు వేగంగా పూర్తయ్యేలా కేంద్రంపై నిరం తరం ఒత్తిడి తీసుకువస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉంది అని కడియం కావ్య పేర్కొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు ఫస్ట్ కిడ్స్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలలో అత్యధిక బంగారు పతకాలు మరియు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక..



**ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్**

అథ్లెటిక్స్ క్రీడలకు మూలా ధారమని, ప్రతి క్రీడాకారు నిలో వేగం, బలం, ఓర్పు, చురుకుదనాన్నిపెంపొందిస్తాయని, విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ పెంపొందించడంలో అథ్లెటిక్స్ కీలక పాత్ర పోషిస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.పరుగులు, జంప్స్, త్రోస్ వంటి విభాగాల ద్వారా విద్యార్థుల సహజ ప్రతిభ వెలుగులోకి వస్తుందని ఆయన తెలిపారు.పాఠశాల కు చెందిన విద్యార్థులు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల లో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అథ్లెటిక్స్ పోటీలు ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, పోటీతత్వ స్ఫూర్తిని పెంచు తాయనిగెలుపు--ఓటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తిని అలవర్చే గొప్ప వేదిక అథ్లెటిక్స్ అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ - మానవ చరిత్రలో చంద్రునిపై తొలి అడుగు వేసిన మానవుడు..

## ఆగస్టు 5.. నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ జయంతి



నీల్ ఆల్డెన్ ఆర్మ్‌స్ట్రాంగ్ --- ఈ పేరు వినగానే మానవ శాస్త్ర విజ్ఞాన సాధనలో అత్యున్నత ఘట్టం స్మరణ లోకి వస్తుంది. ఆయన చంద్రుడిపై తొలిసారిగా అడుగు పెట్టిన వ్యక్తిగా, కేవలం అమెరికాకే కాదు, ప్రపంచ మానవ జాతి విజయ గాధలకు సజీవ చిహ్నంగా నిలిచాడు. ఒక వైపు వైమానిక శాస్త్రానికి మార్గదర్శకుడై, మరోవైపు మానవ కలలకు సాధ్యతను నిరూపించిన విశిష్ట వ్యక్తిత్వం ఆయనది. అందుకే నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ జీవితం ఓ అధ్యాయంగా, ఆధ్యాత్మికంగా కూడ మానవోన్నతికి సంకేతంగా మారింది. నీల్ ఆల్డెన్ ఆర్మ్‌స్ట్రాంగ్ --- అంతరిక్ష పరిశోధనకు, మానవ శాస్త్ర సాహసాలకు సజీవ సంకేతంగా నిలిచిన ఒక ప్రతిభాశాలి. అమెరికా దేశానికి చెందిన ఈ వ్యోమగామి, పైలట్, ఏరోనాటికల్ ఇంజనీర్, విద్యావేత్తగా అనేక రంగాలలో తన సత్తా చాటాడు. 1969 జూలై 20న చంద్రుడిపై అడుగుపె ట్టిన తొలి మానవునిగా ఆయన పేరును శాశ్వతంగా చరిత్రలో లిఖించు కున్నారు. 1930 ఆగస్టు 5న అమెరికాలోని ఒహాయో రాష్ట్రంలోని వాపాకొనెటా అనే పట్టణంలో ఆయన జన్మించారు. బాల్యము నుంచే విమానాలపై ఆకర్షణతో ఆయన ఆకాశాన్ని తాకే కలలతో పెరిగాడు. 16వ ఏట ప్రైవేట్ పైలట్ లైసెన్స్ పొందిన ఆర్మ్‌స్ట్రాంగ్, పర్డ్యూ విశ్వ విద్యాలయంలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ లో డిగ్రీ అభ్యసించాడు. కొరియన్ యుద్ధ సమయంలో అమెరికన్ నేవీలో పైలట్‌గా పనిచేసి అనేక యుద్ధ వాహనాలపై విజయవంతమైన సాహసాలను నిర్వహించాడు. యుద్ధం తర్వాత వైమానిక పరిశోధనలో తలమునక లయ్యాడు.

1955లో నేషనల్ అడ్వైజరీ కమిటీ ఫర్ ఏరోనాటిక్స్ (నాకా) లో ప్రయోగాత్మక పైలట్‌గా చేరిన ఆర్మ్‌స్ట్రాంగ్, అధిక వేగం గల విమానాల పరీక్షలలో విశేషంగా పాల్గొన్నాడు. 1962లో నాసా వ్యోమగాముల బృందంలోకి చేరిన తర్వాత ఆయన ప్రయాణం మరింత పురోగతిని సంతరించుకుంది. 1966లో జెమినీ 8 మిషన్‌లో కమాండర్‌గా వ్యవహరించి అంతరిక్షంలో తొలిసారిగా డాకింగ్ అనే సాంకేతికతను విజయవంతంగా నిర్వహించాడు. ఇది చంద్ర యానానికి కీలకమైన సాంకేతిక విజయంగా పరిగణించ బడింది. 1969 జూలై 16న ప్రారంభమైన అపోలో 11 మిషన్, మానవజాతి చరిత్రలో విశిష్ట ఘట్టంగా నిలిచింది. ఈ మిషన్ ద్వారా చంద్రునిపై మానవుడి అడుగుపెట్టే యత్నానికి శ్రీకారం చుట్టారు. ఆర్మ్‌స్ట్రాంగ్‌తో పాటు బజ్ ఆల్డ్రిన్, మైఖేల్ కాలిన్స్‌లు ఈ మిషన్‌లో భాగస్వాములయ్యారు. జూలై 20న చంద్రుడిపై ఈగిల్ లూనార్ మాడ్యూల్ విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. ఆర్మ్‌స్ట్రాంగ్ తొలిసారి చంద్రుడి ఉపరితలంపై అడుగుపెట్టి, మానవ చరిత్రను కొత్త దిశలో నడిపించాడు. "ఈ ఒక్క అడుగు మనిషికి చిన్నదైనా, మానవ జాతికి గొప్ప ముందడుగు" అని పలికిన ఆయన మాటలు శాశ్వతంగా చెవుల్లో మ్రోగుతూనే ఉంటాయి. ఆ సంఘటనను ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 60 కోట్ల మంది ప్రత్యక్షంగా టెలివిజన్ ద్వారా వీక్షించారు.

చంద్రయానం అనంతరం ఆర్మ్‌స్ట్రాంగ్ నాసా నుండి పదవీ విరమణ చేసి, సిన్సినాటి విశ్వ విద్యాలయంలో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా పని చేశాడు. ఆయన జీవితమంతా నిరాడంబరంగా, ప్రజల కీర్తికి దూరంగా, విజ్ఞాన నిష్ఠతో గడిపాడు. ప్రభుత్వాలకు సాంకేతిక సలహాలు అందిస్తూ, అంతరిక్ష పరిశోధనల భవిష్యత్తుకు దోహదం చేశాడు. యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన ఆయన, భౌతిక శాస్త్రం పట్ల అవగాహన పెరిగేలా చేసే కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. అయినా, ఎక్కడా తన ఘనతను కొనియాడు కోలేదు. 2012 ఆగస్టు 25న ఈ మహోన్నత వ్యక్తి కన్నుమూశాడు. ఆయన మరణానికి అమెరికా మాత్రమే కాక ప్రపంచ దేశాలన్నీ శోకసంద్రంలో మునిగి పోయాయి. నాసా కేంద్రాలు, పాఠశాలలు, రహదారులు ఆయన పేరుతో స్థాపించ బడ్డాయి. ఆర్మ్‌స్ట్రాంగ్ జీవితగాథ యుగయుగాల పాటు యువతలో ఆత్మ విశ్వాసాన్ని, కలల సాధన తపనను నూరిపోస్తుంది.

ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై వేసిన అడుగు కేవలం శాస్త్రీయ మైలురాయి కాదు -- అది మానవోన్నతిని ప్రతిబింబించిన ఆత్మ నిష్ఠ అడుగు. శూన్యాకాశంలో భూమివాసి వేసిన ఆ అడుగు, మానవ బుద్ధికి, సంకల్పానికి, విజ్ఞానాన్వేషణకు సాక్ష్యంగా నిలిచింది. ఒక సాధారణ వ్యోమగామిగా ప్రయాణం ప్రారంభించిన ఆయన, మానవ చరిత్రలో ఒక గొప్ప ఆధ్యాత్మిక నడకను ఆవిష్కరించిన మహా పురుషుడిగా నిలిచి పోయాడు. భూమి నుంచి చంద్రుని దాకా విస్తరించిన ఆ నడక -- ప్రతి మనిషిలోని కలల పక్షికి రెక్కలుగా నిలిచింది. నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ --- ఓ శక్తిమంతమైన శాస్త్ర విజ్ఞానికుడు మాత్రమే కాదు, మానవ కలల విశ్వ దీప్తి. ఆయన జీవితంలో ప్రతి అడుగు, ప్రతి విజయం మానవ జాతికి ఒక ఆశ, ఒక ఉత్తేజం. చంద్రునిపై వేసిన అడుగుతో ఆయన భూమిపై ఎన్నో తరాలకి దారి తెరిచాడు. ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై వేసిన అడుగు కేవలం ఒక శాస్త్రీయ ప్రగతికి సంకేతం మాత్రమే కాదు, అది మానవ శక్తి, కలలు, విజ్ఞానం, ప్రగతికి ప్రతీక. ఆయన జీవితం యువతకు ప్రేరణగా నిలుస్తుంది. నిరంతరం శ్రమిస్తూ, శాంతంగా విజయం సాధించిన ఆర్మ్‌స్ట్రాంగ్ చరిత్రలో అక్షరాలా వెలుగుతున్న నక్షత్రంగా నిలిచి పోతారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494

# మెట్‌పల్లి పెద్ద చెరువును పరిశీలించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**డి సుధాకర్ ప్రత్యక్షహొసాక్షిహొమెట్‌పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని పెద్ద చెరువును కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌హొ మంగళవారంహొస్థానిక ప్రజాప్రతి నిధులుహొఅధికారులతో కలిసి పరిశీలించారు. చెరువు ప్రాంతాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌హొమాట్లాడుతూ మెట్‌పల్లి పెద్ద చెరువు ఈ ప్రాంత ప్రజలకు, మత్స్యకారులకు జీవనాధారమని అన్నారుహొహొచెరువును అధికారుల అవగాహన లోపంతో చేసిన పని వల్ల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారని వారికి వెంటనే తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు అలాగే చెరువు బండ్‌ను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలనిహొహొఅవసరమైన శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని హెచ్చరించారు చెరువును యథావిధిగా పునరుద్ధరించి, గతంలాగే నీటిని నింపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు మెట్‌పల్లి పట్టణ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు మెట్‌పల్లి పెద్ద చెరువు బండ్‌ను వెంటనే పునరుద్ధరించాలిహొహొమత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించాలి చెరువును యథావిధిగా నీటితో నింపాలిహొహొమా పట్టణాన్ని, మా ప్రజలను ప్రభుత్వం కాపాడాలిహొహొఅని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌హొహొడిమాండ్ చేశారు.

# కొయ్యూరులో ఉచిత మెడికల్ క్యాంప్..

**మల్హర్, ప్రత్యక్ష సాక్షి**

మండలంలోని కొయ్యూరు గ్రామంలో గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది సేవలు అందించారు. గ్రామానికి చెందిన 89 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బాధితులకు బీపీ, షుగర్, డెంగ్యూ, మలేరియా, సికిల్ సెల్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ సుజయ్ కిరణ్



అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు , హెల్త్ అసిస్టెంట్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నతుండ్లలో హరితహారం.. ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్ గడ్డం క్రాంతి..

**మల్హర్, ప్రత్యక్ష సాక్షి**

మండలంలోని చిన్నతూశీడ్ల గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం సర్పంచ్ గడ్డం క్రాంతి రణదేవ్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సర్పంచ్ గడ్డం క్రాంతి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, వార్డు సభ్యులు, యూత్ అధ్యక్షులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జగిత్యాలలో పర్యటించిన బ్రహ్మంగారి శిష్యుడు సిద్దయ్య గారి వంశం వారు..



**ప్రత్యక్ష సాక్షి జగిత్యాల టౌన్**

సిద్ధప్ప పీఠాధిపతి వీర బ్రహ్మంగారి శిష్యుడు సిద్దయ్య గారి వంశంలో 8వ తరానికి చెందిన శ్రీ శ్రీ సిద్ధయ్య ముడి మాల ఆచార్యులు వారి కుమా రుడు ముడిమాల చిన్న సిద్దయ్య ఆచార్యుల గార్లు మంగళవారం జగిత్యాల పర్యటనలో భాగంగా బొందుకూరి శ్రీనివాసచారి గృహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆశీర్వాదాలు అందజేశారు. విచ్చేసిన భక్తులను ఉద్దే శించి సిద్ధయ్య గారి వంశ చరిత్ర గురించి తెలియ జేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో భక్తులు మరియు సామాజిక సమరసత వేదిక కరీంనగర్ సంయోజక్ చిట్ల గంగాధర్, గాయకురాలు వంగల శ్యామల బొందుకూరి నరేందర్, తుమ్మనపల్లి తిరుపతి, మండలోజు బ్రహ్మానందం, రవి తేజలు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి కమిషనర్‌ను బదిలీ చేయాలి బిఆర్ఎస్ నాయకుడు డాక్టర్ రాజా రమేష్..



**డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్**

క్యాతనపల్లి మున్సిపాలిటీకి అర్హత లేని కమిషనర్ ను కేటాయించారని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ అన్నారు మంగళవారం రామకృష్ణాపూర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ అవినీతి అహంకార మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం చైర్ పర్సన్ కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా వారి తీర్మాలను లెక్క చేయకపోవడం మున్సిపాలిటీ అధికారులను సిబ్బందిని బెదిరించడం వారికి మెమోలు జారీ చేయడం జరుగుతుందని ఇలాంటి కమిషనర్ ను మంత్రి వివేక్ వెంకటస్వామి జోక్యం చేసుకొని కమిషనర్ ను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు..

కాంగ్రెస్ నాయకుల అడుగులకు మడుగులు ఒత్తుతూ పనిచేస్తున్నాడని ఆరోపించారు. మీ ఇంటి నిర్మాణానికి డబ్బులు అడుగుతే ప్రజలు భయపడకుండా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయాలని ఈ కమిషనర్ కు ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్ కౌన్సిలర్స్ భూమన్న గౌడ్, వెన్నంక శ్రీను, కృపానందం, కుమార్, గడ్డం రాజు, వేముల వెంకటేష్, ఆర్నే సతీష్, గడ్డం రవీందర్, అసనవేని సత్యనారాయణ, పిల్లి సతీష్, జిలకర మహేష్, యువ నాయకులు రమేష్ రెడ్డి, రాముడి లక్ష్మి కాంత్, కొండ కుమార్, నస్పూరి శివ, కూర్మ దినేష్, కిరణ్ కుమార్, ఓదెలు సతీష్, రఘు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పొట్ట నరేందర్ యాదవ్ బ్యాగుల పంపిణీ..

**శేరిలింగంపల్లి(ప్రత్యక్ష సాక్షి)**

శేరిలింగంపల్లి గోపినగర్ ప్రభుత్వ పాఠశాలలో 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ విద్యార్థులకు పాఠశాల బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,నేటి బాలలే రేపటి దేశ పౌరులని,విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు, గురువులు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నామని విద్యార్థులు ఆత్మన్యూనతకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. భవిష్యత్‌లో కలెక్టర్లు, పోలీసు అధికారులు,వైద్యులుగా ఎదిగి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచడంతోపాటు



అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కే.ఎన్.రాములు,శంకర్ వాకిటి, నరసింహారెడ్డి, జంగయ్య,రియాజ్, నిరూప,నాగమణిలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రయాణం ప్రాణాలతో చెలగాటం డ్రైవర్ నిర్లక్ష్యం..




**యాదవరావు ప్రత్యక్ష సాక్షి బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ ఆర్టిసి బస్సు నెంబర్ ఏ పి 29 జెడ్ 2202 బస్సు డ్రైవర్ మధ్యాహ్నం 1.00.గంటలకు పోతంగల్ నుండి బోధన్ వెళుతున్న బస్సు పసుపు వాగు దర్గా దగ్గర మూలమలపూల వద్ద భారీ వాహనం లోడుతో వెళ్తున్న లారీకి మూలమలుపు వద్ద అతివేగంగా క్రాసింగ్ చేయడంతో బస్సులో కూర్చున్న ప్యాసింజర్స్ చాలా భయాందోళనలకు గురయ్యారు ఇట్టి విషయమై బస్సులో ఉన్న జనాలు డ్రైవర్ తో మాట్లాడగా ఆయన మద్యం మత్తులో ఉండి ప్యాసింజర్ కు కోపంతో గట్టిగ మాట్లాడుతూ తిరగబడ్డాడు ఎవరితో చెప్పుకుంటారు చెప్పుకోండి నేను ప్రభుత్వ డ్రైవర్ ని కాదు ప్రైవేట్ డ్రైవర్ నీ అని చెప్పడంతో ఇట్టి విషయాన్ని బోధన్ డిపో మేనేజర్ దృష్టికి ఒక రిపోర్టర్ ద్వారా బోధన్ డిపో మేనేజర్ ఆఫీసుకు వెళ్లగా మేనేజర్ అక్కడ లేనందున ఒక పత్రిక విలేకరి ద్వారా ఫోన్ లో మేనేజర్ మాట్లాడి డ్రైవర్ పై ఎటువంటి స్పందన తీసుకోకపోగా సామాన్య ప్రజలు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయడం అంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణించవలసి వస్తుందని వాపోయారు జనాల ప్రాణాలను పట్టించుకునే నాధులు కరువయ్యారు

# మిచ్చమ్మ ఆశ్రమాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్..



**గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట్ గ్రామంలో గల మిచ్చమ్మ చారిటబుల్ ట్రస్ట్ ను మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజగౌడ్ ఆకస్మికంగా సందర్శించారు. మిచ్చమ్మ చారిటబుల్ ట్రస్టులో ఉన్నటువంటి పిల్లల వసతులు సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ట్రస్టు పరిసరాలను పరిశీలించి ట్రస్ట్ వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్, ఎంపీఓ రామకృష్ణ రాజు, సర్పంచ్ కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ జెవెన్ వెంకట్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయురాలు..

**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఫిల్టర్ బెడ్ ఇంగ్లీష్ మీడియంలో విద్యార్థుల చదువుకు, ఉన్నతికి దోహదపడే కంప్యూటర్ ల్యాబ్ ను మండల విద్యాధికారి రాథోడ్ రమేష్, కాంప్లెక్స్,ప్రధానోపాధ్యాయురాలు పద్మజలు ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన సౌకర్యాల కల్పనలో భాగంగా బోధనా అభ్యసన ప్రక్రియలు మరింత వేగవంతమై విద్యార్థులు వికసించే విధంగా ప్రభుత్వం మంజూరు చేసిన కంప్యూటర్లనుసద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న ఏ ఎక్స్ ఎల్ - ఏఎక్స్ ఐ ప్రోగ్రాముల ద్వారా చదువులో వెనుకబడిన పిల్లలకు మరింతగా సహకరించే విధంగా ఉపయోగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసాచారి,ఉపాధ్యాయులు ఉమాదేవి, భీమ్ పుత్ర శ్రీనివాస్, లలిత, రవి లు పాల్గొన్నారు.

## రోజూ ఒక్క గ్లాస్ బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగండి..

3లో

# గురువిందగింజ తన నలుపెరుగదు



పాలు పోసి, పెంచి పోషించినంత మాత్రాన విషసర్పం కాటేయకుండా ఉంటుందా? డబ్బులు పెట్టి, పెంచి పోషించినంత మాత్రాన యూట్యూబ్ జర్నలిజం తిరగబడకుండా ఉంటుందా? ఇప్పుడు అదే జరుగుతున్నది తెలంగాణలో. నాడు పీసీసీ అధ్యక్షునిగా ఉన్న రేవంత్‌రెడ్డి స్వయంగా విషం నింపి, పెంచి పోషించిన యూట్యూబ్ జర్నలిజం ఈ రోజు ఆయనపైనే విషం కక్కుతున్నది. తన చేతుల మీదుగా పెరిగిన యూట్యూబర్స్ తన మీదనే తిరగబడుతుంటే ఆయన తట్టుకోలేకపోతున్నారు. అసహనంతో అసెంబ్లీలో ఊగిపోతున్నారు. నాడు కన్నూ మిన్నూ కానరాక తాను చేసిన వికృత క్రీడలను మరిచి, తనదాకా వచ్చేసరికి నేడు 'అధ్యక్షా..' అంటూ ఆవేదన చెందుతుండటం హాస్యాస్పదం.

యూట్యూబ్ జర్నలిజం, సోషల్ మీడియా జర్నలిస్టుల వల్ల లాభమో, నష్టమో చర్చించేముందు అసలు దాన్ని పెంచిందెవరు? పోషించిందెవరు? అనేది తెలంగాణ సమాజం చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. తెలంగాణ ఏర్పడిన కొత్తలో మన రాష్ట్రంలో యూట్యూబ్‌లు, రేవంత్ చెప్పే ట్యూబ్‌లు అసలున్నాయా? తన రాజకీయ లబ్ధి కోసం తెలంగాణ సమాజంలో ఈ సోషల్ విషాన్ని నింపిందెవరు? కనుగోలు వంటి టీంలను కొనుగోలు చేసిందెవరు? వాక్ స్వాతంత్ర్యం పేరిట, ప్రతిపక్షం పేరిట తెలంగాణ సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై, ఆయన కుటుంబంపై విషం కక్కిందెవరు? మార్నింగ్ న్యూస్ పేరిట మాన, మర్యాదలు మరిచి బూతు పురాణం, తిట్ల దండకంతో రెచ్చిపోయిన యూట్యూబ్ జర్నలిస్టులకు అండగా నిలిచిందెవరు? రాజ్యాంగం వారికేవో ప్రత్యేక హక్కులు కల్పించినట్టు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై నోటికి వచ్చింది వాగుతుంటే పక్కనే ఉండి సహకరించిందెవరు? బొడ్డు కోసి ఇష్టం వచ్చినట్టు పేర్లు పెడుతుంటే నవ్వులు చిందించిందెవరు? అంతవరకు ఎందుకు ప్రతిపక్ష హోదాలో ఉన్నానన్న సోయిని మరిచి మాజీ మంత్రి కేటీఆర్ తనయుడిపై మీరు బాడీ షేమింగ్ చేయలేదా? ఇప్పుడు మీదాకా వచ్చేసరికి ఆ నొప్పి తెలుస్తున్నదా? అయినా జర్నలిస్టుల పేరిట కొందరు అప్పుడు వికృతానందం పొందితే.. నేడు మీ ప్రజాపాలనలో కష్టాలు పడలేక మిమ్మల్ని ఎన్నుకున్న ప్రజలే తిడుతున్నారు. అంతే తప్ప జర్నలిస్టులు మిమ్మల్ని దూషించడం లేదు. మీ తప్పులను ఎత్తిచూపుతున్నారంతే. అంతమాత్రాన యూట్యూబ్ జర్నలిస్టుల తోడ్కలు తీస్తారా? బట్టలిప్పించి రోడ్డుపై పరిగెత్తిస్తారా? ప్రజాపాలన పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు మెయిన్ స్ట్రీమ్ మీడియాను గుప్పెట్లో పెట్టుకున్నది. రేవంత్ పాద ధూళిని చూసి పరవశించిపోతున్న పచ్చ మీడియా.. వాస్తవాలను వక్రీకరిస్తున్నది. నిజాలను బయటకు రానివ్వడం లేదు.

సీఎం సొంతూరు కొండారెడ్డిపల్లెలో మాజీ సర్పంచ్ ఒకరు సీఎం సోదరుల పేర్లు రాసి ఆత్మహత్యకు పాల్పడితే.. అతిపెద్ద సర్క్యులేటెడ్ డైలీ అని చెప్పుకొనే ఓ పేపర్ ఆ వార్తను జిల్లా ఎడిషన్‌లోని రెండో పేజీలో ప్రచురించింది. అది కూడా సీఎం సోదరుల పేర్లు రాకుండా జాగ్రత్త పడి మరీ. అదే కొండారెడ్డిపల్లెలో మహిళా జర్నలిస్టులపై సీఎం సోదరుడు కొండల్‌రెడ్డి దుశ్శాసన పర్వానికి దిగితే సీఎం ఆస్థాన మీడియా ఆ వార్తను కనీసం కవర్ చేయలేదు. కొన్ని పచ్చ పత్రికలైతే వాళ్లసలు జర్నలిస్టులే కాదని ప్రచారం చేశాయి. జర్నలిస్టులు కాకపోయినంత మాత్రాన వారిపై దాడులకు దిగుతారా? కొండారెడ్డిపల్లిలో 100 శాతం రుణమాఫీ జరిగి ఉంటే వాళ్లను కాంగ్రెస్ నాయకులే సాదరంగా ఆహ్వానించి ప్రజలతోనే నిజాలు చెప్పించవచ్చు కదా? దాడులకు తెగపడటం ఎందుకు? నిజాలను పచ్చ పత్రికలు, రేవంత్ రెడ్డి ఆస్థాన మీడియా సమాధి చేస్తున్న ప్రస్తుత తరుణంలో యూట్యూబ్, సోషల్ మీడియా జర్నలిజం వాస్తవాలను ప్రజలకు కండ్లకు కట్టేలా చూపుతున్నది. ఆ వాస్తవాలను జీర్ణించుకోలేకనే సీఎం రేవంత్‌రెడ్డి నేడు యూట్యూబర్స్‌ను క్రిమినల్స్ అని కించపరుస్తున్నారు. మహిళా జర్నలిస్టుల అరెస్టు సందర్భంగా అసెంబ్లీలో జరిగిన చర్చ వేళ ఓ వైపు నీతులు చెప్తూనే మరోవైపు రేవంత్‌రెడ్డి జర్నలిస్టులను బట్టలిప్పదీసి కొడతానని చెప్పడం ఆయన అహంకార ధోరణికి నిదర్శనం.

మహిళలపై చర్చ జరుగుతున్న సోయి మరిచి రేవంత్‌రెడ్డి మాట్లాడగా.. అతని సోదరుడు గతంలోనే తన రౌడీ మూకలతో ద్రౌపది వస్త్రాపహరణాన్ని చేసి చూపించారు. అసెంబ్లీలో ఇప్పుడు రేవంత్ రెడ్డి నీతులు చెప్తున్నారు. రెండు రోజుల ముందే కొత్తగా నియామకాలు అందుకున్న ఉద్యోగుల ఎదుట మాజీ సీఎం కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను మరిచిపోయినట్టున్నారు. అంతకుముందు స్కూల్ పిల్లల ఎదుట కూడా సుభాషితాలు పలికారు. నీతులు వల్లించే ముందు రేవంత్‌రెడ్డి తాను నీతిగా ఉండాలి. ఇతరులకు సుద్దులు చెప్పే ముందు ఆయన బుద్ధి తెచ్చుకోవాలి. ముఖ్యమంత్రి మాటలు చూస్తుంటే నాకైతే గురువింద గింజనే గుర్తుకు వస్తున్నది.

# రోజూ ఒక్క గ్లాస్ బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగండి..



బూడిద గుమ్మడికాయలను సహజంగానే చాలా మంది దిష్టి తీసేందుకు లేదా దిష్టి తగలకుండా ఉండేందుకు ఇంటి ప్రధాన ద్వారం వద్ద కడుతుంటారు. బూడిద గుమ్మడికాయ అంటే చాలా మందికి దిష్టి తీయడమే ముందుగా గుర్తుకు వస్తుంది. కానీ ఆయుర్వేద ప్రకారం చూస్తే బూడిద గుమ్మడికాయ మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. బూడిద గుమ్మడికాయలతో కొందరు కూరలు చేసుకుని తింటారు. ఇంకా కొందరు తీపి పదార్థాలను కూడా తయారు చేస్తుంటారు. అయితే బూడిద గుమ్మడికాయలను తినడం ఇష్టం లేని వారు దీంతో జ్యూస్ తయారు చేసి కూడా రోజూ తాగవచ్చు. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ జ్యూస్ ఎన్నో వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని రోజూ తప్పనిసరిగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.


జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..: బూడిద గుమ్మడియ జ్యూస్‌ను తాగడం వల్ల జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌లో నీరు అధిక మొత్తంలో ఉంటుంది. అందువల్ల ఈ జ్యూస్‌ను సేవిస్తే జీర్ణాశయంలో ద్రవాల సమతుల్యత పెరుగుతుంది. పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ జ్యూస్‌లో ఆల్కలైన్ గుణాలు ఉంటాయి. దీని వల్ల జీర్ణాశయంలో ఆమ్లాలు అధికంగా ఉత్పత్తి అవకుండా అడ్డుకోవచ్చు. దీంతో అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అల్సర్లు తగ్గిపోతాయి. ఈ జ్యూస్ జీర్ణాశయంపై చల్లని ప్రభావాన్ని చూపిస్తుంది. దీని వల్ల జీర్ణాశయం గోడలు ఆరోగ్యంగా ఉంటాయి. కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది.

బరువు నియంత్రణలో..: బూడిద గుమ్మడికాయ జ్యూస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందువల్ల ఈ జ్యూస్‌ను సేవిస్తుంటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో తీసుకునే ఆహారంపై నియంత్రణ ఉంటుంది. ఇది అధిక బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. ఈ జ్యూస్‌ను తాగుతుంటే శరీర మెటబాలిజం సైతం పెరుగుతుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది.

బూడిద గుమ్మడికాయ జ్యూస్‌లో నీరు అధికంగా ఉండడం వల్ల దీన్ని తాగితే శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీల పనితీరు మెరుగు పడుతుంది. శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. శరీరం సహజసిద్ధంగా డిటాక్స్ అవుతుంది.

గుండె జబ్బులు, క్యాన్సర్ రావు..: బూడిద గుమ్మడికాయల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళన తగ్గేందుకు దోహదపడతాయి. మైండ్ రిలాక్స్ అయ్యేలా చూస్తాయి. తరచూ ఈ జ్యూస్‌ను తాగుతుండడం వల్ల మూడ్ మంచిగా మారుతుంది. హ్యాప్పీగా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి కూడా పెరుగుతాయి. బూడిద గుమ్మడికాయల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం ఇన్ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే ఈ జ్యూస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బూడిద గుమ్మడికాయల్లో ఉండే హైడ్రేటింగ్ గుణాలు చర్మాన్ని తేమగా ఉంచుతాయి. చర్మం కాంతివంతంగా మారేలా చేస్తాయి. ఇలా బూడిద గుమ్మడికాయలతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు. కనుక వీటి జ్యూస్‌ను రోజూ తాగడం మరిచిపోకండి.

# వెల్లుల్లి ఎక్కువైతే..



వెల్లుల్లితో దక్కే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో అని తెలుసు. రోగ నిరోధక వ్యవస్థ పనితీరు మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటును తగ్గిస్తుంది. అయితే, మితం తప్పితే అమృతమైనా విషమే అన్నట్టు.. వెల్లుల్లిని కూడా మితంగానే వాడుకోవాలి. లేకుంటే ఆరోగ్యంపై దుష్ప్రభావాలు పడతాయి.

జీర్ణ సమస్యలు: వెల్లుల్లిలో ఫ్రక్టాన్స్ అనే మూలకాలు ఉంటాయి. ఇవి కొంతమందికి అరగవు. దీంతో వెల్లుల్లిని ఎక్కువగా తీసుకుంటే కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి లాంటి సమస్యలు తలెత్తుతాయి.

పొట్ట సమస్యలు ఉన్నవాళ్లను ఇవి మరింత ఇబ్బందిపెడతాయి. అంతేకాకుండా పొట్టలో ఆమ్లం పైకి రావడం (యాసిడ్ రిఫ్లక్స్) వల్ల గుండెలోమంటగా అనిపిస్తుంది.

పరిష్కారం: వెల్లుల్లిని అవసరమైనంత మేరకే తినాలి. పచ్చిగా తినేకంటే ఉడికించి తీసుకోవడం మంచిది.

రక్తం పలుచన: రక్తాన్ని పలుచన చేసే లక్షణాల గని వెల్లుల్లి. అలా ఇది గుండె కవాటాల ఆరోగ్యానికి మేలుచేస్తుంది. మోతాదు మించితే మాత్రం.. రక్తస్రావానికి కారణమవుతుంది. వార్ఫారిన్, యాస్పిరిన్ లాంటి రక్తం పలుచన చేసే మందులు తీసుకునేవారికి ఇది మరింత చేటు చేస్తుంది. అలానే ఏదైనా సర్జరీకి సిద్ధమవుతున్న వారికి కూడా మంచిది కాదు.

పరిష్కారం: రక్తం పలుచన చేసే మందులు వాడుతున్నా, సర్జరీకి వెళుతున్నా వైద్యుల సలహా మేరకే వెల్లుల్లిని తినాలి.

దుర్వాసన (హెలిటోసిస్): వెల్లుల్లి వాడకంతో వచ్చే సాధారణమైన సమస్య నోటి దుర్వాసన. ఇది తిన్న తర్వాత కూడా చాలాసేపు ఉంటుంది. వెల్లుల్లిలో సల్ఫర్ మూలకాలు ఉంటాయి. జీర్ణం కాగానే ఇవి విడుదల అవుతాయి. అలా గాఢమైన వాసనకు దారితీస్తుంది. ఇది కొన్నిసార్లు ఇతరులకు అసౌకర్యంగా పరిణమిస్తుంది.

పరిష్కారం: వెల్లుల్లి తిన్న తర్వాత చక్కెర లేని చూయింగ్ గమ్ తినడం, నీళ్లు తాగడం, పార్స్‌లీ నమలడం చేయాలి.

ఇవి నోటి దుర్వాసనను దూరం చేస్తాయి. బ్రష్ చేసుకోవడం, మౌత్‌వాష్ వాడటం కూడా ఫలితాన్ని ఇస్తాయి.

అలర్జీలు

అతికొద్ది మంది మాత్రం వెల్లుల్లి అలర్జీ కలిగి ఉంటారు. చర్మంపై ఓ మోస్తరు దద్దుర్లు, శ్వాస తీసుకోవడం కష్టం కావడం, గొంతు వాపు లాంటివి ఈ అలర్జీల్లో ప్రధానంగా ఉంటాయి. ఉల్లిపాయలతో అలర్జీ ఉంటే గనుక వెల్లుల్లితో కూడా ఉన్నట్టే అని గుర్తుంచుకోవాలి.

పరిష్కారం: వెల్లుల్లి తిన్న వెంటనే ఏదైనా అలర్జీని గమనిస్తే తినడం ఆపేయాలి. వైద్య సహాయం తీసుకోవాలి.

చర్మం మంట, బొబ్బలు: చర్మానికి పచ్చి వెల్లుల్లిని నేరుగా అప్లయి చేస్తే మంటగా అనిపిస్తుంది. బొబ్బలెక్కుతుంది. గాఢమైన సల్ఫర్ మూలకాల వల్ల ఇలా జరుగుతుంది. ఫంగల్ ఇన్ఫెక్షన్ల చికిత్సలో వెల్లుల్లిని వాడతారు. కాకపోతే మోతాదు మించి మాత్రం వాడకూడదు. ఇలా చేస్తే బొబ్బలు, ఎర్రబడటం, మంట లాంటివి తలెత్తుతాయి.

పరిష్కారం: చర్మానికి వెల్లుల్లిని అప్లయి చేయాలనుకుంటే, దాన్ని ఏదైనా తైలంతో కలిపి చేయాలి. నేరుగా చేయకూడదు. ఒకవేళ ఇరిటేషన్ అనిపిస్తే, ఆ ప్రదేశాన్ని నీళ్లతో కడిగేసుకోవాలి. డాక్టర్‌ను సంప్రదించాలి.



# నలుపు రంగు క్యారెట్లను తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..? అసలు వీటిని దూరం పెట్టకండి..!

క్యారెట్లు.. ఈ పేరు చెప్పగానే సహజంగానే చాలా మందికి నారింజ రంగులో ఉండే క్యారెట్లే గుర్తుకు వస్తాయి. కానీ క్యారెట్లలోనూ అనేక వెరైటీలు ఉంటాయి. ముఖ్యంగా మనకు నలుపు రంగులో ఉండే క్యారెట్లు కూడా లభిస్తున్నాయి.

ఈ క్యారెట్లలోనూ పోషకాలు అధికంగానే ఉంటాయి. వీటి రంగు కారణంగా ఈ క్యారెట్లను తినేందుకు చాలా మంది అంతగా ఇష్టపడరు. కానీ పోషక విలువలు మాత్రం సాధారణ క్యారెట్ కన్నా నల్ల రంగు క్యారెట్లోనే అధికంగా ఉంటాయి. నలుపు రంగు క్యారెట్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నలుపు రంగు క్యారెట్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలను రాకుండా అడ్డుకుంటుంది.

రోగ నిరోధక శక్తికి..: నలుపు రంగు క్యారెట్లలో ఉండే విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. చర్మాన్ని, శిరోజాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మ సమస్యలు లేదా జుట్టు సమస్యలు ఉన్నవారు నలుపు రంగు క్యారెట్లను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ క్యారెట్లలో విటమిన్ కె సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం సమస్య నుంచి బయట పడవచ్చు.

నలుపు రంగు క్యారెట్లలో పొటాషియం ఎక్కువగానే ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

మలబద్ధకం సమస్యకు..: నలుపు రంగు క్యారెట్లలో ఉండే ఫైబర్ సుఖ విరేచనం అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ క్యారెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా వీటిల్లో ఉండే ఆంథో సయనిన్స్ గుండె జబ్బులు, స్ట్రోక్స్ రాకుండా రక్షిస్తాయి. ఈ క్యారెట్లలో ఉండే బీటా కెరోటిన్ కంటి చూపును మెరుగు పరుస్తుంది. ఈ క్యారెట్లను తినడం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె జబ్బులు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. ఈ క్యారెట్లలో ఉండే ఫైబర్ షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు నలుపు రంగు క్యారెట్లను తింటుంటే షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

మెదడు పనితీరుకు..: ఈ క్యారెట్లను తింటే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. మెదడు ఆరోగ్యానికి నలుపు రంగు క్యారెట్లు ఎంతో మేలు చేస్తాయి. వీటిన తింటే మెదడు యాక్టివ్ గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. బద్దకం పోతుంది. నలుపు రంగు క్యారెట్ల ద్వారా ప్రయోజనాలు పొందాలంటే వీటిని నేరుగా పచ్చిగానే తినాల్సి ఉంటుంది. దీంతో పోషకాలు కూడా అధికంగా లభిస్తాయి. ఈ క్యారెట్లతోనూ కూరలు చేసుకోవచ్చు. ఇలా నలుపు రంగు క్యారెట్ల వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు.

# పిల్లలకు సమస్యాత్మకం అడినాయిడైటిస్..



ముక్కు వెనక, గొంతు పైభాగంలో ఉండే అడినాయిడ్స్ కణజాలంలో వాపు రావడాన్ని అడినాయిడైటిస్ అంటారు. పిల్లల్లో ఇది చాలా సాధారణం. ఇది గురక, నోటినుంచి శ్వాస, మాటిమాటికి చెవి ఇన్ఫెక్షన్లు, వినికిడి తగ్గడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, పెదవులు పగలడం, ముక్కుకారడం, నోటినుంచి దుర్వాసన లాంటి సమస్యలకు దారితీస్తుంది. ఇన్ఫెక్షన్, అలర్జీ, పొట్టలో ఆమ్లం పైకి తన్నుకు రావడం వల్ల వచ్చే మంట మొదలైన వాటివల్ల అడినాయిడ్ కణజాలంలో ఇన్‌ఫ్లమేషన్‌తో అడినాయిడైటిస్ వస్తుంది. ఇది పిల్లలకు రెండేండ్ల వయసు ఉన్నప్పుడు ఏర్పడి 8 ఏండ్లు వచ్చేసరికి పరిమాణం తగ్గిపోతుంది. అయితే, అడినాయిడ్స్ ఎక్కువ కాలంపాటు వాచిపోయి ఉంటే మాత్రం సమస్యాత్మకం అవుతాయి. ముప్పు ఎవరికి?: సీసాపాలు తాగే పిల్లలు. పడుకున్న భంగిమలో తల్లిపాలు తాగేవారు. ముక్కు లేదా గొంతు దగ్గర ఇన్ఫెక్షన్ ఉన్నవాళ్లు. ఏదైనా అలర్జీతో బాధపడే పిల్లలు. సైడ్ ఎఫెక్ట్స్ ఏంటి? ముక్కుకారడం. మాటిమాటికి చెవి ఇన్ఫెక్షన్లు. వినికిడి శక్తి తగ్గుతుంది. నోరు ఎండిపోతుంది. పండ్ల నిర్మాణం దెబ్బతింటుంది. ముక్కుతో మాట్లాడినట్టు ఉంటుంది. సన్నని ముక్కు, పైపెదవి చిన్నగా ఉండటం, అంగిలి ఇరుకుగా ఉండటం, ఇరుకుగా-పొడవుగా ఉండే అంగిలి, దంతాలు గజిబిజిగా ఉండే అడినాయిడ్ ఫేసీస్ సమస్య. చికిత్స ఎలా?: అడినాయిడ్స్‌ను నిర్ధారణ చేయడానికి డాక్టర్లు పిల్లల ముక్కు, చెవులు, నోరు, గొంతు పరీక్షిస్తారు. లక్షణాలు తీవ్రంగా ఉంటే మాత్రం అడినాయిడ్స్ వాపు, శ్వాసనాళంలో ఆటంకాలను పరిశీలించడానికి ఎక్స్ రే పరీక్ష కూడా సూచించే అవకాశం ఉంది. చాలావరకు పిల్లలకు 8 ఏండ్లు వచ్చేసరికి అడినాయిడ్స్ వాటంతటఅవే తగ్గిపోతాయి. పరిశుభ్రంగా ఉంటూ, ఇన్ఫెక్షన్లు రాకుండా చూసుకుంటేనే ఇది సాధ్యమవుతుంది. సమస్య లక్షణాలు మితంగా ఉంటే మామూలు చికిత్స సరిపోతుంది. ఒకవేళ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఉంటే గనుక డాక్టర్లు యాంటిబయోటిక్స్ ఇస్తారు. అడినాయిడ్స్ పరిమాణం తగ్గడానికి ముక్కు స్ప్రేలు ఉపయోగించాల్సి ఉంటుంది. అయినా సమస్య తగ్గకపోతే వైద్యులు అడినాయిడెక్టమీ అనే సర్జరీ సిఫారసు చేస్తారు.

# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి..

## పనులు మాత్రం కాజీపేట బ్రిడ్జి వద్దే ఆగుతున్నాయి

## బిజెపి నాయకురాలు రావు పద్మ రెడ్డి

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

కాజీపేట ఫాతిమానగర్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం పై స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరినీ నిరసిస్తూ బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది.. బిజెపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంటెస్టెడ్ కాండిడేట్, రాష్ట్ర నాయకులు రావు పద్మ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, డా.పగ డాల కాళీప్రసాద్ రావు, పులి సగ్రోతం రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఐదేళ్లుగా మంద గించి, రోజువారీ ట్రాఫిక్ నరకంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని బిజెపి తీవ్రంగా మండిపడింది. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో, బిజెపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నాయకురాలు రావు పద్మ రెడ్డి నేతృత్వంలో బిజెపి శ్రేణులు ఫాతిమానగర్ బ్రిడ్జి వద్ద ధర్నా నిర్వహించాయి.ఈ నిరసన కార్యక్రమంలో రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ... మీరు చెప్పిన టైమ్ అయిపోయింది!" అని నేరుగా ప్రశ్నించారు. మేడారం జాతర లోపే కాజీపేట బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చా రని, కానీ మళ్లీ జాతర సమ యం వచ్చిన బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యేలా లేదు అని ఇది, ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతోందన్నారు. గత బిఆర్ఎస్ హయాంలో రెండేళ్లు, ప్రస్తుతం కాంగ్రెస్ హయాంలో నూ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా మారాయని విమర్శించారు.

పాత బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో 78 లక్షల రూపాయల అంచనాతో టెండర్లు వేసినప్పటికీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయని ఆరోపిం చారు. పనుల ఆలస్యానికి అనుమతుల పేరుతో రైల్వేశాఖపై నెపం నెట్టవద్దని హెచ్చరించారు.కాంట్రాక్టర్ సామగ్రి, గడ్డర్లు సిద్ధం చేస్తే... రైల్వే



పర్మిషన్లను కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి,

అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే ఇప్పించే బాధ్యత తమదని స్పష్టం చేశారు. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు ఇవ్వక పోయినా కాంట్రాక్టర్ భయ పడాల్సిన పనిలేదని, రేపు వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని, రూపాయి నశీఅబకాయి లేకుండా తీర్చే బాధ్యత తమదని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కాజీపేట బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజల రవాణా కష్టాలను తీర్చాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని రావు పద్మ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు ప్రతినిధులు మరియు స్థానిక కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ...

**గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని మౌలిక వసతులను, రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారితో కలిసి ఆయన భోజనం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం గోపి, ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్, తహసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో గణేష్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యాయులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# ఇబ్రహీంపట్నంలో తల్లిపాల వారోత్సవాలు..




**గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ శోభారాణి మాట్లాడుతూ గర్భిణీలకు మరియు బాలింతలకు ముర్రు పాల ప్రాముఖ్యతను, తల్లి పాలలో ఉండే పోషకాల గురించి వివరించారు. అప్పుడే జన్మించిన శిశువుకు మొదటిసారి తల్లి ఇచ్చే ముర్రు పాలు శిశువుకు అమృతంతో సమానం అని, వాటిలో ఉండే పోషకాల ద్వారా శిశువుకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, అంగన్వాడి ఉపాధ్యాయులు ఇందిర, ప్రమీల, రాధ, మంజుల, రాజకళ, రమాదేవి, భాగ్యలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# ఆగస్టు 7వ తేదీన ఓబీసీ మహాసభను విజయవంతం చేద్దాం : దొగ్గలి శ్రీధర్ పిలుపు..

**(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)**

బెంగళూరు లో జరిగే బిసి రిజర్వేషన్ల అధ్యులు.. బీసీలకు ఆరాధ్యులు బిపి మండల్ డే సందర్భంగా ఆగస్టు7 తేదీన అఖిలభారత జాతీయ ఓబిసి 11వ మహాసభను జ్ఞాన జ్యోతి ఆడిటోరియంలో వేదికగా చేసుకొని డాక్టర్ మన్మోహన్ సింగ్ సిటీ యూనివర్సిటీ సాక్షిగా దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని విస్తరించుదాం అని వృత్తులు వేరైనా.. బీసీలమంతా ఒక్కటే అని, మేమెంతో మాకంతా దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమ రాజకీయ నిర్మాణం చేపడదాం అనే నినాదంతో గల్లీ నుంచి , గ్రామాల నుండి , మండలాల నుండి , జిల్లాల నుండి బిసి ఉద్యమకారులు తరలి రావాలని 11వ ఓబిసి మహాసభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్ పిలుపునిచ్చారు..



# పోతంగల్ హంగర్గా గ్రామాల్లో బోనాల సంబరాలు..



**యాదవ రావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం లో మంగళ వారం రోజున హంగర్గ గ్రామంలో.పోతంగల్ మండల కేంద్రంలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు గ్రామ ప్రజలందరికీ అమ్మవారి కటాక్షంతో ప్రతి ఇంట సుఖ సంతోషాలతో. ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలు వెల్లి విరియాలని అమ్మ వారిని మోకుతూ గ్రామ ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో సంప్రదాయాలను పాటిస్తూ బాజా బజంత్రీలతో నృత్యాలు చేస్తూ బోనాల వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎం పీ టీ సీ కేశ వీరేశం గ్రామ పెద్దలు హంగర్గా సర్పంచ్ ఉదయ్ భాస్కర్ ,ఉప సర్పంచ్ దుర్కి గోపి,మాజీ ఏ ఎం సి చైర్మన్ నీరడీ గంగాధర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా దానం... దైవసేవతో సమానం.. : డాక్టర్ అనితా రెడ్డి

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండ లోని వేలంగిని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల లోని పిల్లలకు నోట్ బుక్స్, ఉచితంగా అందించ డం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడు తూ పేదరికము ఎప్పుడు విద్య కు ఆటంకము కారాదని భావించి పేద పిల్లల కు విద్యకు సహకరించాలని ఇది దైవసేవ తో సమానం అన్నారు, సంపూర్ణ అక్షరాస్యత సాధించడంలో భాగస్వామ్యం అవడానికే ఈ కార్యక్రమం నిర్వహించామని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు ఎన్నో సంవత్సరాలుగా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందించడమే కాక ఫీజులు సైతం కడుతున్నామని విద్యతోనే అభివృద్ధి సాధ్యం అని అన్నారు, ఒకరి విద్యకు సహకరించడం అంటే ఓ కుటుంబాన్ని అభివృద్ధి పరచడమే అన్నారు, విద్యా దానం మహ దానం అని ప్రతి ఒక్కరూ పేద పిల్లలకు తోచిన మేర సహాయము చేయాలని అన్నారు, పిల్లలకు విద్య తోపాటు మంచి నడవడిక అవసరం అని, ప్రణాళిక బద్దంగా క్రమశిక్షణ తో లక్షసాధణ చేసి విజయం సాధించాలని,విద్యని



కష్టంగా కాక ఇష్టంగా చదవాలని విద్య విజ్ఞజణాన్నే కాక ఆర్థికంగా మెరుగుపరచి ఉన్నత శిఖరాలు చేరుస్తుందని పిల్లలకు చదువు విలువ తెలియ చేసారు, బడి వయస్సు పిల్లలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపేందర్ రెడ్డి, రాఘువా టీచర్స్, విద్యార్దులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులారా మీ చౌకబార్ రాజకీయాలు ఇక చెల్లవు

## మాజీ తాజా కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి



**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వరంగల్ నగరంలోని కాజీపేట ఫాతిమా బ్రిడ్జి చరిత్ర చూస్తే ఆనాడు 1970లో ప్రజల అవసరాల కోసం 60 ఫీట్ల వంతెన నిర్మించిన ఘనత కాంగ్రెస్ ది, నేడు రూ.78 కోట్ల నిధులు తెచ్చి ఆ వంతెనను ఆధునీకరించి ప్రజల చిరకాల స్వప్నాన్ని నిజం చేస్తున్న ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదే. కేటీఆర్ గో బ్యాక్ అని నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ మెడలు వంచి, 48 మంది కాంగ్రెస్ నాయకులు కేసులు సైతం లెక్కచేయకుండా పోరాడి సాధించుకున్న నిధులివి. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పనులను శరవేగంగా పూర్తి చేయిస్తుంటే, ఆ మైలేజ్ ఎక్కడ కాంగ్రెస్ కి వెళ్తుందోనని ఓర్వలేక కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పనులను అడ్డుకోవాలని చూస్తున్న బిజెపి నాయకులారా... మీ చౌకబారు రాజకీయాలు ఇక చెల్లవు.?రోడ్లపై కూర్చుని రాస్తారోకోలు చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టడం కాదు, మీకు నిజంగా ఈ ప్రాంతంపై ప్రేమ ఉంటే, కేంద్రంలో మీకు ఉన్న అధికారంతో, మన రాష్ట్రంలోని 8 మంది బిజెపి ఎంపీలతో కలిసి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయండి. కాజీపేటను రైల్వే డివిజన్ గా ప్రకటించేలా ఒప్పించండి, వ్యాగన్ తయారీ కేంద్రం/కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక నిరుద్యోగ యువతకే ఉద్యోగ అవకాశాలు దక్కేలా చేయండి, ఇక్కడి రైల్వే క్రూ కంట్రోల్ ఇతర రాష్ట్రాలకు తరలిపోకుండా ఆపి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి.

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ల కార్పొరేటర్లకు నిధులు కేటాయిస్తూ వీధి వీధినా సుపరిపాలన అందిస్తుంటే, చూసి ఓర్వలేక గాలికి బాణాలు వేస్తూ, కాంట్రాక్టర్లతో కుంభకోణాలు చేశారంటూ నోటికొచ్చిన అబద్ధాలు చెబితే ఊరుకునేది లేదు. ఆధారాలు ఉంటే ధైర్యంగా బహిరంగ చర్చకు రండి, సవాలును స్వీకరించే మగాళ్లయితే తేదీ, సమయం తేల్చండి, మేము సిద్ధం. మీరు ఎన్ని కుట్రలు చేసినా, ఎంతటి రాజకీయ కక్షసాధింపులకు పాల్పడినా... హనుమకొండ, కాజీపేట, వరంగల్ ప్రజలకు నిత్యం నరకం చూపిస్తున్న ఈ రాకపోకల సమస్యకు ముగింపు పలుకుతూ, అతి త్వరలోనే ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారి చేతుల మీదుగానే కాజీపేట ఫాతిమా వంతెన ప్రారంభమై తీరుతుంది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు 63వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి తెలిపారు.

# వినాయక విగ్రహాల నిమజ్జన గుండం పూర్తిచేయాలని కమిషనర్‌కు వినతి మరుపల్లి రవి..

**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వినాయక చవితి నవరాత్రుల ఉత్సవ సందర్భంగా వినాయక విగ్రహం లను నిమజ్జనం కొరకు స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన నిమజ్జనగుండం ప్లాట్ఫాము వద్ద భక్తుల సౌకర్యం కోసం అన్ని విధాల ఏర్పాట్లు గావించాలని 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి మంగళవారం రోజున మహానగర పాల సంస్థ కార్యాలయంలో కమిషనర్ తేజావత్ వెంకన్న గారికి వినతిపత్రం ఇచ్చినారు ఉర్సు చెరువు వద్ద గతంలో వినాయక నిమజ్జనం చేస్తున్నప్పుడు ప్రజలు తిలకించలేకపోయినారని నేడు నిర్మించిన నిమజ్జన ప్లాట్ఫారం వద్ద వేలాది మంది భక్తులు తిలకిస్తారని నూతనంగా తలపెట్టిన నిమజ్జనగుండంలో వేలాది విగ్రహాలు నిమజ్జనం చేస్తారని అటువంటి నిమజ్జన ఫ్లాట్ ఫామ్ వద్ద విద్యుత్ లైట్లను గుండం చుట్టూ బారికేడ్లను విగ్రహం లను గుండంలో నిమజ్జనం చేయడానికి క్రేన్ లను ఏర్పాటు చేయాలని కమిషనర్ తేజావత్ వెంకన్న గారికి మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి వినతి పత్రం ఇచ్చి తెలియపరిచినారు అలాగే డివిజన్లోని కుమ్మరి వాడ హిందూ స్మశాన వాటిక అభివృద్ధి అర్ధాంతంగా



నిలిచిపోయిన బాక్స్ డ్రైన్ పనులను ఉర్సు బైపాస్ రోడ్డు నుండి కుమ్మరి వాడకు వెళ్ళు దారి సిసి రోడ్ నిర్మాణం పనుల విషయంపై కమిషనర్ తేజావత్ వెంకన్న గారికి మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి తెలియపరచగా ప్రజలు సహకరిస్తే తప్పనిసరిగా స్మశాన వాటిక అభివృద్ధి బాక్సు డ్రైన్ నిర్మాణం కోసం తాను చొరవ చూపుతానని కమిషనర్ గారు అన్నారు.

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన కేపీఎస్ విద్యార్థులు..





**ప్రత్యక్ష సాక్షి కోరుట్ల**

జగిత్యాల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన కోరుట్ల పట్టణా నికి చెందిన కేపీఎస్ విద్యా ర్థులు జి. అనియా, జి. రివాన్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. గత నెల జూలై 24న జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీ లలో జి. అనియా అండర్ 10, జి. రివాన్ అండర్ 8,60 మీటర్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ కు ఎంపికైన కోరుట్ల పట్టణానికి చెందిన కేపీఎస్ విద్యార్థులు జి. అనియా, జి. రివాన్ లు ఈ నెల 7, 8 తేదీలలో హనుమ కొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వెల్లడించారు. వీరిని కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంక టేష్ అభినందిస్తూ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అదే ప్రతిభ కనబరిచి రాణిం చాలని ఆశీర్వదించారు.

# ఇంధన్ పెల్లి ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ సస్పెన్షన్

**కుదురుపాక పోశం ప్రత్యక్ష సాక్షి స్టాప్ రిపోర్టు మంచిర్యాల**

జన్నారం కవ్వాల్ టైగర్ జోన్ లోని జన్నారం డివిజన్ ఇంధన్ పెల్లి ఇంచార్జ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణను మంగళవారం సస్పెండ్ చేస్తూ కాళేశ్వరం జోన్ సిసిఎఫ్ ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. గత మూడు రోజుల క్రితం ఇందని పెల్లి పంచాయతీలోని నాయకపు గూడా కు చెందిన ఆరుగురు ఆదివాసి యువకులపై దాడి చేసిన ఘటనలో లక్ష్మీ నారాయణ ను సస్పెండ్ చేశారు.



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com